# లోక విద్యా ప్రపంచం


పక్షపత్రిక

లోకవిద్యాధరుల గొంతు

**సంపుటి-1, సంచిక-9 5 జూన్ - 2014 సంపాదకుడు & ప్రచురణ కర్త : టి. నారాయణ రావు వెల. రూ. 2**


## నూతన ప్రభుత్వాల ముందున్న సవాళ్ళు

ఈనాడు ప్రపంచ వ్యాప్తంగా మనదేశంతో సహ ప్రతీదేశంలోనూ మన రాష్ట్రంతో సహ దేశంలోని అన్ని రాష్ట్రాల్లోనూ అందరు అడుగుతున్నదీ కోరుకుంటున్నదీ నిధులు. నీళ్ళు, ఉపాధి, ఉద్యోగాలు. మనదేశ వనరులు మన ప్రజలందరికి నీళ్ళు, నిధులు, ఉపాధి, ఉద్యోగాలు ఒకనాడు ఇవ్వగలిగినా ఈనాడు ఇవ్వలేకపోవటానికి కారణాలు విశ్లేషిస్తే మనకు పరిష్కారాలు గోచరమౌతాయి. ప్రస్తుత అభివృద్ధి నమూనాలో ధనం కొద్దిమంది కోటీశ్వరుల చేతిల్లో పోగుపడటానికి కారణం దేశ సహజవనరులపై కొద్దిమంది పెట్టుబడిదారుల ఆధిపత్యమే. పెట్టుబడిదారులందరరూ ధర్మమైన పోటీలో వనరులు సంపాదించుకుంటే ఈ ఎన్నికల్లో కొంతమందైనా వాళ్ళు గెలిచివుండేవారు. ఈనాడు భారత ఆర్థిక వ్యవస్థ కొద్దిమంది ఆశ్రితపెట్టుబడిదారులకు మాత్రమే సేవలు చేస్తూ వ్యక్తిగతంగా విశృంఖలంగా సమాజాన్ని దోచుకుంటూ, దోచిన సొమ్మును పదేపదే ఎన్నికలలో పెట్టుబడి పెడుతూ ఎన్నికలు జరపడం గత 60 ఏళ్ళ నుంచి చూస్తున్నాం. ఈ ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం వల్ల చిన్న పెట్టుబడిదారులతోపాటు దేశంలోని విశాల లోకవిద్యాధర సమాజం లంచగొండితనాన్ని అసహ్యించుకునే మధ్యతరగతి మేధావీ వర్గం అందరు కల్సి కాంగ్రేస్‌ను నామమాత్రపు సీట్లతో ప్రతిపక్ష హోదా కూడా లేకుండా పార్లమెంట్‌లోను, ఒకసభ్యుడు లేకుండా ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలోనూ నామమాత్రపు సంఖ్యతో తెలంగాణాలోనూ ఉండేట్లు చేశారు.

ఈ రోజుకీ అందరికి ఉపాధికల్గించే మార్గాలను ఈ నూతన ప్రభుత్వాలు ఇస్తాయా అన్నది ప్రధాన సమస్య. బంగారు రాష్ట్రాల నిర్మాణం ప్రస్తుత అభివృద్ధిపథంలో సాధించి అందరికి రుణాలు మాఫీచేసి ఇతర రాయితీలు ఇచ్చి అందరికీ ఉపాధి కల్పిస్తామనేమాట అమలు సాధ్యం కానిది. దీనికి ప్రత్యామ్నాయం ఏమిటి? ఈ రోజు ప్లాస్టిక్‌తో తయారు చేసిన గృహోపకరణాలు, క్యారీ బాగులు, పాలిస్టర్ దుస్తులు ఇవన్నీ బహిష్కరిస్తే పెద్ద ఎత్తున కమ్మరి, కుమ్మరి, చేనేత, మేదరి మొ॥ వృత్తి దారులకు పెద్ద ఎత్తున ఉపాధి లభిస్తుంది. రసాయనిక కృత్రిమ ఎరువులు, జన్యుమార్పిడి విత్తనాలు, కృత్రిమ పురుగు మందులు బహిష్కరిస్తే మనదేశంలోని 90 శాతం జబ్బులు మాయమైపోతాయి. చిన్న నీటి వనరులన్నీ పునరుద్ధరించి వాటి నిర్వాహణకు మొత్తం సాగునీటి బడ్జెట్ ఖర్చుపెడితే కోట్లమంది రైతులకు వెన్వెంటనే ఉపాధి దొరుకుతుంది. వ్యర్థ పదార్థాలను పెద్ద ఎత్తున నదుల్లోకి భూగర్భంలోకి వదిలి పెట్టే పెద్ద పెట్టుబడితో నడిచే కర్మాగారాలను మూసివేసి స్థానికంగా మధ్యతరహా, చిన్నతరహా పరిశ్రమలు స్థానిక వనరుల మేరకు నిర్మాణం చేపడితే కోట్లకొలది ఉద్యోగాలు గ్రామీణ ప్రాంతంలోనే దొరుకుతాయి. గ్రామీణ ప్రాంతంలో తయారయ్యే వస్తువులను మాత్రమే స్థానికంగా వున్న ప్రజలు ఉపయోగించి సుదూర ప్రాంతాల నుండి దిగుమతయ్యే వస్తువులను బహిష్కరిస్తే గ్రామీణ పునర్ వికాసం కలుగుతుంది. కె.జీ. నుండి పి.జీ వరకు ఉచిత విద్య లభ్యం కావాలంటే మొత్తం విద్యారంగం ప్రభుత్వ ఆధీనంలో మాత్రమే ఉండాలి. 60శాతం దేశ ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జన ఈనాడు కూడా చేస్తున్నారని, ఆడవారు బహిర్భూమికి వెళ్ళడానికి చీకటిపడే వరకు ఎదురుచూస్తున్నారని ఈ కారణాల వల్ల విస్తారంగా భారతదేశంలో ఆడపిల్లలు అవమానాలకు, అకృత్యాలకు బలవుతున్నారని ఇటువంటి పరిస్థితుల్లో భారతదేశ సందర్శనకు వెళ్ళకుండా వుండడం మేలని విదేశీ పత్రికలు, ఛానళ్ళు 2014 సం॥ మే నెలలో ఘోషిస్తున్నాయంటే, ప్రధానమంత్రి ప్రార్థనా మందిరాల కంటే ప్రతీ గృహానికి 'పాయిఖానా' అతి ముఖ్యమని ఎన్నికలప్పుడు చెప్పారంటే దేనికి ప్రాధాన్యత ఇవ్వాలో ఈ ప్రభుత్వాలు గుర్తించాలి. ప్రతి జిల్లాలోనూ ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్మిస్తామనే తెలంగాణా ముఖ్యమంత్రి వాగ్దానం అమలు జరిగితే అన్ని రాష్ట్రాలు దీన్ని అనుసరిస్తే గ్రామీణ ప్రాంతం నుండి పట్టణ ప్రాంతాలకు వెళ్ళాల్సిన అవసరం తగ్గుతుంది. ఇది హర్షించతగిన వాగ్దానం.

80 దశకంలో మొదలైన ఏకపంట విధానంలో కృత్రిమ పురుగుమందులు, విదేశీ కంపెనీల విత్తనాలు, కృత్రిమ ఎరువుల సమృద్ధిగా నీరు ఇక ఏ మాత్రం అనుసరణీయం కావనీ బహుళ పంటల, దేశీయ విత్తనాలను తక్కువ నీటితో ఎక్కువ తృణధాన్యాలను ఉత్పత్తి చేస్తే ఆ ఉత్పత్తులకు గిట్టుబాటు రేటు చెల్లిస్తే గ్రామీణ ప్రాంతంలో అందరికి ఉపాధి కల్పించడం అసాధ్యం కాదు.

చివరగా ప్రస్తుత అభివృద్ధి నమూనాలో బొగ్గు ఆధారిత, అణు ఆధారిత, గ్యాస్ ఆధారిత విద్యుత్ ఉత్పత్తి స్థానే విద్యుత్ వాడకందారులపై ఆంక్షలు విధించి స్వావలంబనకోసం ప్రత్యామ్నాయ స్థానిక వనరులపై ఆధారపడిన బయోమాస్, సౌర, పవన, వ్యర్థ పదార్థాల ద్వారా విద్యుత్ ఉత్పత్తిని మాత్రమే ప్రభుత్వ రంగం ద్వారా ప్రోత్సహించి స్థానిక అవసరాలను కట్టడిచేయాలి. నేటి సహజ వనరులను మన పూర్వీకులు మనకందించారు. వీటిని మన తర్వాతి తరాలకు అందించడం మన బాధ్యత. దానికొరకై విచ్చలవిడిగా ఇంధనవాడకాన్ని నిరోధించి ఈనాటి అసమాన కేటాయింపు కాకుండా గ్రామాలు, పట్టణాల మధ్య సమానంగా విద్యుత్‌ను పంపిణీ చేయాలి. దీంతో పాటు గనుల తవ్వకాలను వెంటనే ఆపి అడవుల పెంపకంను ప్రోత్సహించాలి. అవినీతి అంతానికి మాత్రమే కాకుండా అభివృద్ధి కోసం ప్రజలు ఓట్లు వేసారని గుర్తించి అభివృద్ధి పేరుతో అవినీతిని ప్రోత్సహించిన ఆశ్రిత పెట్టుబడిదారులను దూరంపెట్టకపోతే ప్రజలు ఈ ప్రభుత్వాలను కూడా అంతే తీవ్రంగా శిక్షిస్తాయని గుర్తెరగాలి.

- టి. నారాయణరావు

## జూన్ 28-29 నాగపూర్‌లో ప్రజా ఉద్యమాల లోకవిద్యాజనాందోళన సంస్థల సమావేశంను జయప్రదం చేయండి.

స్థలం : వినోబా విచార్ కేంద్రం, అమరావతి రోడ్, బోల్ పెట్రోల్ పంపు దగ్గర, దరమ్‌పేట, నాగపూర్ 440010

గత కొద్ది నెలలుగా దేశంలో ఎన్నికల వేడి ప్రచార హోరు ముగిసింది. ఎన్నికల ఫలితాలు అన్ని రకాల ప్రజా ఉద్యమాలను పక్కకు నెట్టివేసింది. కొత్త ప్రభుత్వం మార్పు ప్రాతిపదికతో అధికారంలోకి రావడం, ఆర్థిక, సామాజిక విషయాలపై కనీస స్థాయిలో చర్చలు జరిపే ప్రత్యామ్నాయం లేకుండా పోయింది. 1990 నుండి వివిధ కేంద్ర ప్రభుత్వాలు అమలుచేసిన నూతన ఆర్థిక విధానాలు కలగచేసిన దుష్పలితాలు, మరింత దూకుడుగా నేడు అమలుచేసే పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో ప్రజా ఉద్యమాలలో పనిచేసే కార్యకర్తలు, ఉద్యమాలు ప్రజల సమస్యలకు నూతన దృక్పథంతో ఆలోచించాల్సిన అవసరం ఎంతయినా వుంది.

ఆధిపత్య రాజకీయాలు అన్నీ అభివృద్ధి పేరుతో తిరుగుతున్నాయి. అన్ని రకాల ప్రధాన స్రవంతి, రాజకీయ పార్టీలు అభివృద్ధి మంత్రం జపిస్తున్నాయి. ఇక్కడ రెండురకాల సమస్యలున్నాయి. ఒకవైపు ప్రజలు అక్షరాస్యత లేకుండా అమాయకంగా, సామర్థ్యం లేని బలహీనమైన పేదలు ఉండగా ఇంకొక వైపు ఈ పరిస్థితినుండి వివిధ కమ్యూనిటి ప్రజల్ని చైతన్యం చేసి స్వేచ్ఛయుతమైన జీవితం వైపు నడింపించాల్సిన ఆవశ్యకత వుంది. ఏమానవతా దృక్కోణంలోనూ ఈ పరిస్థితుల్ని అధిగమించగలిగిన పరిస్థితి లేకుండాపోయింది.

లోకవిద్యాజనాందోళన ప్రజల దగ్గర జ్ఞానం వుందని నమ్ముతుంది. వారియొక్క జ్ఞానంతో పనిచేసుకొని జీవిస్తున్నారు. దేశంలో రాజ్యంతో సంబంధం లేకుండా విశాలమైన ప్రజారాసులు వారియొక్క సహజ నైపుణ్య జ్ఞానంతో వివిధ రకాల పనులు చేసుకొని భూమిపై, అడవి, పర్యావరణం, వస్తువులు, ఆర్థిక, సంతలలో, సాంస్కృతిక మరియు న్యాయం ఆధారంగా జీవిస్తున్నారనేది నగ్న సత్యం. అంతేకాక వారు రాజ్యం ద్వారా నిర్బంధ అణచివేత, విధానాలు కల్పిస్తున్న ఇబ్బందులు, పాలకవర్గం చేత ఇబ్బందులు మరియు ప్రకృతి వైపరీత్యాల వలన విపత్తును ఎదుర్కొంటున్నారు. ఈ వాస్తవిక దృక్పథమే ప్రజా సంఘాలతో ప్రజలు కలిసి పనిచేసేందుకు భూమిక కల్పిస్తుంది. ఇది ప్రజలబలం.

ఈ తక్షణ ఆవశ్యకత రీత్యా వీరు అభివృద్ధి రాజకీయాలను చూస్తున్నారు. రాజకీయాలలో మోసం, దగా, ఇమిడి ఉన్నాయి.

ప్రజలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు రాజకీయ ఉద్యమాలు స్పందించాల్సిన అవసరం వుంది. విశాలమైన ప్రజా ఉద్యమం ప్రజలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు పునరాలోచించి మళ్ళీ ప్రారంబించాల్సి వుంది. లోకవిద్యజనాందోళన ప్రజల సాంప్రదాయ జ్ఞానంలో వున్న బలమే అందరిని ఐక్యంచేసే రాజకీయ భావన అని నమ్ముతుంది. అభివృద్ధి కోణంలో వుండే ప్రజలకు వ్యతిరేకంగా వున్న భావనను తిరస్కరించి ప్రజలను ఐక్యంచేయడం ద్వారా అభివృద్ధి వైపు నడిపించేందుకు నూతన ప్రశ్నలకు సమాధానాలు అన్వేషించేందుకు కృషి ప్రారంభించాలి.

ఈ నేపథ్యంలో లోకవిద్యజనాందోళన, నాగపూర్ లోకవిద్యాధర సమాజం యొక్క ప్రజా ఉద్యమాలు, సంస్థలు, రైతులు, దళిత ఆదివాసీలు, వృత్తిదారులు, స్త్రీలు, చిన్నదుకాణాదారులతో సదస్సు నిర్వహిస్తుంది. ఈ సమావేశంలో ప్రజలు లేవనెత్తుతున్న ప్రశ్నలను చర్చించి లోకవిద్య దృక్పథంతో పునర్ నిర్వచిస్తుంది. రెండవ రోజు ప్రజల జ్ఞానం మరియు సామాజిక పునర్‌జీవనం పై ఈ క్రింది అంశాల ఆధారంగా చర్చిస్తుంది.

1. ప్రతి వ్యక్తి తన జ్ఞానం, సమర్థత ఆధారంగా పనిచేయడం. ప్రతి ఒక్కరికి కనీస వేతనం అనగా వివిధ ప్రభుత్వాలు పే కమీషన్ ద్వారా రూపొందించిన కనీస వేతనం, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు పొందడం కొరకు

2. విద్య, ఆరోగ్యసేవలు, విద్యుత్, త్రాగునీరు సహజవనరుల పంపకం వివిధ వర్గాలకు అసమానంగావుంది. శాస్త్రీయ, సాంకేతిక విజ్ఞానం, ఆర్థిక మరియు ఆధునిక యాజమాన్య నిర్వహణలు ప్రజలందిరికి సమానంగా లభించేటట్లు చూడడం.

ఈ సమావేశంలో పాల్గొని మీ ఆలోచనలు, ఆచరణను పంచుకోవడం ద్వారా ప్రజల ఉద్యమాలను బలీయం చేస్తారని ఆశిస్తున్నాం.

| విజై జవందియా | గిరిష్ సహస్రబుద్దే | విలాన్ భోంగ్డే |
|---|---|---|
| 9421727998 | 09422559348 | 09890336873 |

ఇతర వివరాలకై లోకవిద్యాప్రపంచం కార్యకర్తలతో స్థానికంగా సంప్రదించండి.

# ఎన్నికల ఫలితాలు - లోకవిద్యజనాందోళన

లోక్‌సభ ఎన్నికల ఫలితాలు బి.జె.పి. నాయకుడు నరేంద్రమోడికి అనుకూలంగా వచ్చిన విజయంగా భావించవచ్చు. పార్లమెంట్‌లో 280 పైగా ఒక్క బి.జె.పి. అభ్యర్థులే గెలుపొందడం ద్వారా నరేంద్రమోడి సాధించిన ఫలితంగానే చెప్పవచ్చు. ఉత్తరప్రదేశ్ బీహార్ రాష్ట్రాలలోని లోకవిద్యాధర సమాజం అనగా రైతులు, కార్మికులు, చిన్న దుకాణదారులు, మైనారిటీలు, చేతివృత్తులవారు తాము ఎదుర్కొనుచున్న అనేక సమస్యల్లో కొన్నైనా మోడీ పరిష్కరించగలడనే ఆశతో నరేంద్రమోడికి అనుకూలంగా ఓటు వేసారని భావించాల్సి వుంటుంది. దేశంలో గత 6 నెలల కాలంలో ఢిల్లీలో ఆవిర్భవించిన ఆమ్‌ఆద్మీపార్టీ ఎన్నికలలో గెలుపొందడం, అవినీతికి, స్త్రీలపై అత్యాచారాలకు వ్యతిరేకంగా అన్నాహజారే ఉద్యమ స్ఫూర్తి కూడా ఇందుకు దోహదపడింది. ఈ ఉద్యమ స్ఫూర్తి దేశ వ్యాపితంగా అవినీతి వ్యతిరేకంగా నిలబడ్డ చిత్తశుద్ధి గల అభ్యర్థులను లోకవిద్యాధర సమాజం ఎన్నుకోవడం ద్వారా ప్రధాన భూమిక నిర్వహించింది.

దేశంలో దక్షిణాది రాష్ట్రాలలో, పశ్చిమబెంగాల్, ఒరిస్సా తప్ప మిగిలిన అన్ని రాష్ట్రాలలో మోడీ ప్రచార ప్రభావం, మోడి ప్రజలకు చేసిన వాగ్ధానాలు ప్రభావం చూపించాయి. పంజాబ్‌లో బి.జె.పి. మిత్రపక్షం అకాలీదళ్ అవినీతి చర్యలతో ప్రజల్లో అప్రదిష్ట పాలై ప్రత్యామ్నాయంగా ఆమ్‌ఆద్మీ పార్టీ అభ్యర్థులు గెలుపొందారు. పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్, ఒరిస్సాలో బి.జె.డి., తమిళనాడులో అన్నా డి.యం.కె, కేరళ రాష్ట్రాలలో మోడీ లాగా అవినీతి రహితంగా గుర్తింపబడి ఆయా పార్టీలు గెలుపొందాయి.

ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలో లోకవిద్యాధర సమాజానికి చెందిన వెనకబడిన వర్గాలు, మైనారిటీలు, దళితులు తగినంత పెద్ద సంఖ్యలో బి.జె.పి. అభ్యర్థులకే తమ ఓటు వేసి గెలిపించారు. ఇందుకు భిన్నంగా హైదరాబాద్‌లో ముస్లిం మైనారిటీలలోని వ్యాపారస్తులు, దుకాణాదారులు, కార్మికులు మతపరమైన వత్తిడులకు తల ఒగ్గి ఎం.ఐ.ఎం. పార్టీని గెలిపించినందున అవినీతిరహిత విధానాలను, పార్టీలను ఎంచుకునే అవకాశం లేకపోయింది.

లోక్‌సభ ఎన్నికలలో ఓటుహక్కు లభించి మొదటిసారి ఓటువేసిన యువతలో అధికభాగం మోడీకి అనుకూలంగా ఓటువేసారు. ఈ వర్గంవారికి ఆధునిక విద్య, సామాజిక, ఆర్థిక పొదుపు విధానాలు, అవినీతి రహిత సమాజం అభివృద్ధి గురించిన వాగ్ధానాలపై దృష్టి పెట్టారు. అంతేగాక ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సమాచార విజ్ఞానం సామాన్యుల సమస్యలకు పరిష్కారం చూపిస్తాయని విశ్వసించారు. ఇందుకు మన పొరుగున వున్న చైనాదేశ పరిణామాలు ఒక సజీవ సాక్ష్యంగా వున్నాయి.

గత కొద్ది దశాబ్దాలుగా సామాజిక కార్యక్రమాలలో పాలుపంచుకొంటున్న వారు ప్రాథమిక స్థాయినుండి బలమైన యంత్రాంగం కల్గినప్పటికి వారివారి నియోజకవర్గ పరిధులలో గెలవలేకపోవుట గమనార్హం. ప్రజలకు, ప్రజాప్రతినిధుల మధ్య సంబంధాలు, ప్రజా ప్రాతినిధ్యం, స్వాతంత్ర్యాభిలాషకు మూలం అను విషయం ఇంతవరకు సమాజం గుర్తించలేదు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వ విధానాన్ని మరింతగా పంచాయితీస్థాయి, స్థానిక ప్రజా ప్రతినిధుల స్థాయి నుండి నిర్మించుకొని ఆయా సమాజ సభ్యులచే పటిష్ట పరిచేవిధంగా వుండవల్సిన అవసరాన్ని సూచిస్తుంది.

లాభాపేక్షతో కూడిన పెట్టుబడిదారి వాణిజ్య పద్ధతి, కేంద్రీకృతమైన పెట్టుబడిదారీ ఉత్పత్తి-విస్తరణ విధానం అవినీతిమయమై నియంతృత్వానికి దారితీస్తోంది. పర్యావరణానికి హానికల్గించే విధ్వంసకర విధానాల ఫలితంగా పలు అనర్థాలకు కారణమౌతున్నది. విద్యారంగం ఎడల నిర్లక్ష్యం, లోకవిద్య ఎడల భిన్న దృక్పథం కల్గి వుండటం జరుగుతోంది. గ్రామస్థాయిలో పంచాయితీ నుండి లంచగొండి బ్యూరాక్రటిక్ రాజకీయ వ్యవస్థ ఉనికిలో ఉండడం ప్రధానకారణంగా వుంది.

దీనిపై అన్నాహజారే ఉద్యమం కానీ, ఆమ్‌ఆద్మీపార్టీ విజయం ప్రజలలో విశ్వాసం కల్పించి అవినీతి రహిత ప్రభుత్వ స్థాపనకై నూతన శకం ప్రారంభానికి కారణమైంది. ప్రస్తుత ఎన్నికల ఫలితాలు ఈ విషయాన్ని ధృవపరుస్తున్నాయి. అయితే నూతన ప్రభుత్వాలు ఏర్పడగానే లాభాపేక్షతో కూడిన పెట్టుబడిదారీ వాణిజ్యం, శ్రమదోపిడి సహజ వనరుల దోపిడి తగ్గుముఖం పడతాయని అనుకోలేం. రైతులు, గిరిజనులు, మత్స్యకారులు భూములు, అడవులు, నీటి వనరుల నుండి స్థానభ్రంశం పొందడం తగ్గుముఖం పట్టే అవకాశాలులేవు. మరింత నిరంకుశంగా అమలుజరిగే అవకాశముంది.

బహుళజాతి కంపెనీలచే నియంత్రించబడిన మీడియా ప్రచారం ఈ ఎన్నికలలో అభివృద్ధి, సుపరిపాలన అనే అంశాలపై కేంద్రీకరించడం వలన ప్రజలు విశ్వసించడం జరిగింది. గత యు.పి.ఎ ప్రభుత్వం, లౌకిక పార్టీలు బి.జె.పిపై ఆపాదించిన మతపరమైన విధానాలపై గానీ, లోకవిద్యాధర సమాజం యొక్క సాంఘిక-ఆర్థిక అంశములపై మీడియాలో ఎక్కువగా ప్రచారం జరగలేదు. నిజానికి ఈ ప్రచార తీవ్రత వలన అభివృద్ధి పథకాలు, ప్రణాళికలు గాడి తప్పడం అనే విషయం, సుపరిపాలన లేమి, అవినీతి ప్రధానకారణమనే వాస్తవం వెలుగులోకి వచ్చింది. కావున భవిష్యత్‌లో ప్రజల స్థితిగతులు మరింత జటిలం అయ్యే పరిస్థితులు ఏర్పడనున్నాయి.

సమాజంలోని అన్ని వర్గాల వారు ఈ నాగరిక సమాజానికి దాసులు కావల్సి వస్తోంది. వ్యవసాయదారులు భూములు వదిలి వెళ్ళడంగాని లేదా అధిక వ్యయంతో కూడిన ఆధునిక వ్యవసాయ పద్ధతులు అనగా జన్యుమార్పిడి విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు వాడకం వలన వ్యవసాయ కూలీలు ఉత్పత్తి విధానం నుండి పూర్తిగా దూరం చేయబడతారు. చిన్నవ్యాపారులు తమ వృతుల నుండి నెట్టివేయబడతారు. దళిత, గిరిజనులు, అధిక సంఖ్యలో కొత్తబానిస వ్యవస్థకు మార్పు తీసుకుని పెట్టుబడి వర్గాలకు సహ వినియోగదారుడి స్థాయికి మార్పు చెందుతారు.

లోకవిద్య జనాందోళన భవిష్యత్ కర్తవ్యాలు :

1. సమాజంలోని ప్రతీ సభ్యుడు తమ విద్యతో, తెలివితేటలతో సామర్థ్యంతో చేసేపనికి లభించే కనీసవేతనం ప్రభుత్వోద్యోగితో సమానమైన వేతనం కొరకు డిమాండ్ చేయాలి. ఈ ప్రతిపాదన వలన లోకవిద్యా ఆధారిత గుర్తింపును బలపరిచి, ఈరోజు సమాజాన్ని పట్టిపీడించే అసమానతలైన కుల, ప్రాంతీయ, లింగవివక్ష, మతపరమైన గుర్తింపులను రూపుమాపుతుంది. ప్రజల ప్రాథమిక హక్కైన లోకవిద్యతో సహజీవనంను బహుళ ప్రచారం ద్వారా ప్రజలందరికి తెలియపర్చాలి.

గ్రామ పంచాయితీ నుండి అమలులో వున్న చట్టాలు వాటికి లోబడి పరిరక్షించాల్సిన ప్రకృతి వనరుల గురించి, ఉచిత విద్య, వైద్యం అందరికి సమానంగా త్రాగునీరు, విద్యుత్ తదితర హక్కుల గూర్చి విస్తృత ప్రచారం చేయాలి. స్థానిక మార్కెట్ ద్వారా ప్రజలకు ఉపాధిని కల్పించడం, ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్ వంటి వృధా వస్తువుల వాడకంను అరికట్టాలి.

ప్రస్తుత పరిస్థితులపై పూర్తి అవగాహన కల్పించి లోకవిద్యాధర సమాజం తమ కార్యకలాపాలను పునరుద్ధరించుకొని పూర్తి సామర్థ్యమును, బలాన్ని పుంజుకోవడం ద్వారానే ప్రజల సమస్యలు పరిష్కరించబడతాయి.

- ప్రొ॥ బి.క్రిష్ణంరాజులు

# సంకీర్ణ పాలనకు ముగింపు పలికిన 2014 ఎన్నికలు

దేశంలో జరిగిన పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు అందరి అంచనాలు మించి వచ్చాయి. ప్రస్తుత సంక్లిష్ట రాజకీయ వాతావరణంలో పెరిగిన ధరలు, నిరుద్యోగం, అవినీతి వరుస కుంభకోణాలతో ఇంకెంత మాత్రం అధికారంలో వుండే కాంగ్రెస్ పాలకులను సహించలేమని ప్రజలు తీర్పు చెప్పారు.

కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ప్రత్యామ్నాయంగా ముందుకొచ్చిన వివిధ ప్రాంతీయ పార్టీలు, వామపక్షాలు ఆయా రాష్ట్రాలలో పరిపాలించిన తీరు, కేంద్రంలో కాంగ్రెస్‌తో వివిధ సందర్భాలలో రాజీపడడం ప్రజల పక్షాన నిలబడని స్థితిని ప్రజలు స్పష్టంగా అర్థంచేసుకొన్నారు. ప్రస్తుత సంక్షోభకాలంలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయ శక్తులుగా ప్రాంతీయ, వామపక్షాలు ముందుకు రాకపోవడం అవకాశ వాద రాజకీయాలకు అక్రమ పొత్తులు ఎవరు ఏ పార్టీలో ఎంతకాలం వుంటారో, ఏ పార్టీనో తెలియని గందరగోళ పరిస్థితి నెలకొంది.

ఈ నేపథ్యంలో నరేంద్రమోడి నాయకత్వంలో బి.జె.పి. దేశంలో కాంగ్రెస్‌ని సవాల్‌చేసి అభివృద్ధి ఏజెండాతో ముందుకు రావడం దేశవ్యాప్తంగా ప్రజల సమస్యల్ని పరిష్కరిస్తాయని వాగ్ధానం చేయడం, వారసత్వ రాజకీయాలను ఎండగట్టి ఈనాటి సంక్షోభ కాలంలో బలమైన, పటిష్టమైన నాయకత్వం లేకుండా సవాళ్ళును అధిగమించలేరని మీడియా, చానళ్ళ ప్రచారం చేయడం ప్రజల సమస్యలపై పనిచేసే వివిధ శక్తులు పరస్పర వైరుధ్యాలతో కూరుకుపోయి బలహీనంగా వున్న పరిస్థితుల్లో కేంద్రంలో యు.పి.ఏ. ప్రభుత్వం ఏర్పరచిన శూన్యాన్ని బి.జె.పి భర్తీ చేసింది.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్, బి.జె.పిలను సవాల్‌చేసి ప్రజలను సంఘటితంచేసిన ఆమ్‌ఆద్మీపార్టీని ప్రజలు ఎన్నుకోవడం అనంతరం కాలంలో కాంగ్రెస్, బి.జె.పి.నివ్యతిరేకించి దేశవ్యాప్తంగా ప్రభావం చూపలేకపోవడం కూడా నరేంద్రమోడికి కలిసొచ్చింది.

ఆంధ్రప్రదేశ్ విభజన సందర్భంలో కాంగ్రెస్‌పార్టీ వ్యవహరించిన విధానం ప్రజల మధ్య వైరుధ్యాలు రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధిపొందాలని చూసిన స్థితిని ప్రజలు అర్థంచేసుకొని ప్రజల ఆంకాంక్షలకు మద్దతు తెలిపిన ప్రాంతీయ శక్తులకు ఓటు వేసి గెలిపించారు. తెలంగాణాలో కాంగ్రెస్, బి.జె.పి. కూటమిని వ్యతిరేకించి బలంగా ముందుకురావడం వలననే టి.ఆర్.ఎస్‌ను ప్రత్యామ్నాయంగా ప్రజలు ఎన్నుకొన్నారు.

తమిళనాడు, ఒరిస్సా, పశ్చిమబెంగాల్ అన్నా డి.యం.కె., బి.జె.డి., తృణమూల్ కాంగ్రెస్‌లు ఆయా రాష్ట్రాలలో బలంగా వుండడం, తమ పరిపాలనలో కాంగ్రెస్, బి.జె.పిల కన్నా మెరుగుగా వుండడం ఒక ప్రత్యేక పరిస్థితి.

ఉత్తరప్రదేశ్, బీహార్‌లలో ములాయసింగ్, మాయావతి, లాలూప్రసాద్‌లు అన్ని రకాలుగా అవినీతి మయమై కాంగ్రెస్‌తో వివిధ సందర్భాలలో అవకాశవాద పొత్తుల రీత్యా ప్రజలలో పరపతి కోల్పోయారు. ఈ నేపథ్యంలో వెనకబడిన వర్గాల నుండి వచ్చిన నరేంద్రమోడీ సంక్షోభకాలంలో ప్రజల సమస్యలపై స్పందించడం, దేశవ్యాప్తంగా ప్రత్యామ్నాయ శక్తిగా ముందుకు రావడం దీర్ఘకాలంగా సంకీర్ణ రాజకీయాల మూలంగా బలహీనమైన రాజకీయశక్తులకన్నా బలమైన ప్రత్యామ్నామం మెరుగనే స్థితిలో ప్రజలు మోడీని ఎంచుకొన్నారు.

దేశవ్యాప్తంగా అప్రతిష్టపాలైన కాంగ్రెస్ పార్టీ, ఎన్నికలకు ముందే బలహీన పడడం, బలమైన శక్తిగా ముందుకు వస్తున్న బి.జె.పి.ని గుజరాత్ మతోన్మాదం నేపథ్యంలో పాసిస్టు భూతంగా ప్రచారంచేసి కుల, మత శక్తుల మధ్య చీలిక తేవడం ద్వారా కాంగ్రెస్, వామపక్షాలకు అనుకూలంగా కొద్దిమంది చేసిన ప్రయత్నాలను ప్రజలు సమర్ధించలేదు. వీరి కుహనా లౌకికత్వాన్ని అర్థంచేసుకొని వ్యవహరించారని స్పష్టం అవుతుంది.

ఇంత పెద్ద ఎత్తున ప్రజలు ఎంచుకొన్నప్పటికి, అధికారంలోని వచ్చే శక్తులు ప్రజల ఆకాంక్షలకు కనుగుణంగా నిలబడకపోతే, అధికారం మత్తులో విచ్చలవిడిగా ప్రవర్తిస్తే ప్రజలు సహించరని గుర్తుపెట్టుకోవాలి. ఓట్ బ్యాంక్‌లు శాశ్వతం కావు. ఆమ్‌ఆద్మీపార్టీ లాంటివి కొద్దికాలంలో చిత్తశుద్ధితో పనిచేస్తే ప్రత్యామ్నాయం అసాధ్యంకాదని నిరూపించింది. దేశీయంగా వ్యవసాయరంగ సంక్షోభం, ప్రజలకు విద్య, వైద్యం, మౌలిక వసతుల పరిష్కారం చేయకుండా పాలకులు ఇంకెంత మాత్రం తప్పించుకోలేరు. బలహీనమైన స్థితినుండి బలమైన స్థితిలోకి రావడానికి ప్రత్యామ్నాయ రాజకీయాలు, ప్రజలపక్షం వహించే విధానాలు బలంగా ముందుకు తేవాల్సి వుంది. పాలకులు విఫలమైతే ప్రజలు తమ ఎజెండాను ముందుకు తెచ్చేవారిని ఎంచుకుంటారనడంలో ఎటువంటి సందేహం లేదు.

**- కె.జె రామారావు**

**జ్ఞానం లాభాపేక్ష కోసం పరిశ్రమ కారాదు**

**జ్ఞానం సమాజంలోనుంచే ఉద్భవిస్తుంది.**

**వ్యక్తిత్వ వికాసానికి సమాజంలో అందరికి ఉపయోగపడేది జ్ఞానం.**

# తెలంగాణాలో అభివృద్ధి పథం ఎటువైపు

నూతన రాష్ట్రం ఏర్పడిన సందర్భంగా తెలంగాణా ప్రాంత ప్రజలు, నాయకులు తమ కొత్త రాష్ట్రం ఏ మార్గాన్ననుసరిస్తే అభివృద్ధి చెందుతుందనే విషయం, ఆలోచించాల్సి వుంది. జల, విద్యుత్ వనరుల పంపకాలే గాక, అభివృద్ధి చెందాల్సిన అంశంలో సైతం దృష్టి సారించవల్సిన తరుణం ఆసన్నమైంది. కేవలం, ప్రజల కొనుగోలు శక్తిని పెంచి, ఎక్కువ సరుకులు కొనడం, జీవన వృద్ధి రేటును పెంచడమేనా! లేక ప్రతివ్యక్తి సంఘంలో తమ గౌరవ ప్రధమైన స్థాయిని పెంచుకొనే ప్రయత్నంగా తమ జీవన స్థాయికి తగినట్లు మంచినీరు, గాలి, ఆహారం, ఆరోగ్యం, విద్య సమకూర్చుకొనుటయా!

ఈ మధ్య కేంద్ర ప్రభుత్వం, పోలవరం ప్రాజెక్టు ముంపు భూములను, సీమాంధ్ర ప్రాంతానికి బదిలీ చేయుచు తీసుకొనే ప్రయత్నాలపై తె.రా.స పార్టీ 'బంద్'కు పిలుపునిచ్చింది. గత 60 సం॥ల కాల వ్యవధిలో, వివిధ నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణ సందర్భాలలో ఎక్కువ భాగం ముంపు భూములన్ని తెలంగాణా ప్రాంతంలోను, ప్రయోజన ఫలితాలన్నీ ఆంధ్రప్రాంతంలో వుండుటను మరియు సాగునీటి పంపకం, ఎవరు ఖర్చు భరించాలి. ఎవరు అనుభవం పొందాలి అనే సమస్యలు తెలంగాణా ఉద్యమాలకు ప్రధానాంశాలుగా మారడం, అవే సమస్యలు ఈ పోలవరం ప్రాజెక్టు విషయంలో గూడా తలెత్తడం జరిగింది. తెలంగాణా ఆవిర్భా:వ సందర్భంగాను, తెలంగాణా ప్రాంతనాయకులు, ప్రజలు ఈ అంశములను అధిగమించే దిశగా ఆలోచించాల్సివుంది.

ఒక రైతు సభలో అదిలాబాద్ ప్రాంత రైతు, తమ ప్రాంత ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని తమ ప్రాంతానికి ఎక్కువనీరు లభ్యపడే వుద్దేశ్యంతో, కడెం ఆనకట్ట ఎత్తును పెంచవల్సిందిగా ఆందోళన చెయ్యటం జరిగింది. అయితే ఎత్తు పెంచితే 10-15 గ్రామాలు ముంపునకు గురౌతాయి. అదే విషయం ప్రస్తావించినపుడు, కొంత త్యాగాలు చేయనిదే, అభివృద్ధి జరుగదు కదా అని ఉదాశీన, నిర్లక్ష్య ధోరణిలో జవాబివ్వడం జరిగింది. తన పొలం కూడా ముంపు భూములలో భాగం అయితే తానీ విధమైన జవాబు చెప్పగలడా అని ఆశ్చర్యపోయాను. వ్యవసాయరంగాన్ని విశాల దృక్పథంతో భావించి ఆలోచింపని యెడల, కొత్త రాష్ట్రాలు ఏర్పడిన ప్రస్తుత పరిస్థితులలో వివిధ ప్రాంతాల మధ్య ఈ రకమైన సమస్యలు తలెత్తక మానవు.

ఈ దీర్ఘకాలిక, నీటిపారుదల ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాలు మాత్రమే పరిష్కార మార్గంగా భావించినంతకాలం, ఈ సమస్యలు, ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల వారికి పట్టువిడవకుండా వుంటాయి. కనుక కేవలం వీటి విషయంలోనేగాక, విద్యుత్‌గానీ తదితర వనరుల విషయంలో కూడా అవి ఎట్లా ఇరుప్రాంతాలకు పంచుకొనవల్సిందీ స్పష్టత ఏర్పరచుకొనుటలో మన అభివృద్ధికి మార్గం సుగమమవుతుంది. అందుకు భిన్నంగా ఇప్పుడున్న పరిస్థితులే కొనసాగించిన యెడల ఏ మాత్రం మార్పు రాదు.

తెలంగాణా రాష్ట్రానికి నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోయే కె.సి.ఆర్. ఆ ప్రాంతంలో, బొగ్గు ఉత్పత్తి అనుబంధమైన, విద్యుత్ కేంద్రాలు బొగ్గుగనులు, విస్తారంగా అభివృద్ధి చేసి జాతీయ రహదారి వెంట క్రొత్త పరిశ్రమల స్థాపనకు తోడ్పడే తలంపుతో, విద్యుత్ కొరత తగ్గించే ప్రయత్నంలో ప్రణాళికలు చేయుటం జరుగుతుందని సెలవిచ్చారు. దీని పర్యవసానం ఎట్లుండగలదు? దీనివల్ల వేల, లక్షల సంఖ్యల్లో గ్రామీణ ప్రజలు, వ్యవసాయదారులు తమ స్వయం పోషకమైన జీవన విధానాలైన, వ్యవసాయం, తదితర వృత్తుల నుండి పూర్తిగా స్థానభ్రంశమై ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగాగానీ నష్టపోయి, కడెం ప్రాజెక్టు ప్రాంతంలో రైతుల వలే, పర్యావరణ కాలుష్య పర్యవసానంగా తలెత్తిన సమస్యలతో, మెదక్ జిల్లా, పఠాన్‌చెర్వు ప్రాంత నివాసితులగానో, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలలోని మూసీ, పరీవాహక లోతట్టు ప్రాంత నివాసులుగానో, బాధితులుగా జీవించవల్సి వుంటుంది. ఆ రకంగా కాకపోయినను, సత్తుపల్లి, రామగుండం, కొత్తగూడెం ప్రాంతాలల్లో, ప్రస్తుతం, ఆచరణలో వున్న అతి ప్రమాదకరమైన ఓపెన్ కాస్ట్ మైనింగ్ వలన ఇప్పటికే సస్యశ్యామలమైన పంటభూమి నష్టానికి, మత్తుపానీయాల ఉత్పత్తిని, భూగర్భ జల కాలుష్యాలకు కారణమగుచున్నవి. ఇంకా సిమెంటు రసాయన ఉత్పత్తుల పరిశ్రమల ద్వారా వాడపల్లి వద్ద కృష్ణా జలాల కాలుష్యానికి, ఏటూరు నాగారం నుండి భద్రాచలం వరకు గల గోదావరీ నదీ జల కాలుష్యానికి కారణమై, ఈ దుష్ప్రభావ పరిస్థితుల జాబితా పెరుగుతూ వస్తోంది. ఇదేనా మనమంతా తెలంగాణా ప్రాంతానికి ఆశించిన అభివృద్ధి. ప్రజల స్థానభ్రంశంతో దిక్కులేని వారుగా తయారుకావడం ఒక విషయమమైతే అభివృద్ధి మండలాలుగా ప్రచారం చేయబడిన ప్రస్తుత హైదరాబాద్ వంటి నగరంలో కాన్సర్ వ్యాధిలా వ్యాపించిన ఊపిరాడని నివాస యోగ్యంగాని పరిస్థితులు. ప్రతీవారూ ఈ అభివృద్ధి, సామాజిక, ఆర్థిక అసమానత్వాలను పోగొట్టుటకు దోహదం చేస్తుందా? లేక ఈ అసమానతలను పెంపొందించుతుందా? ఈ అసమానతా సమస్యలు స్థిరంగా వున్న పరిస్థితులకు ప్రధానకారణం, కేంద్రీకృత పారిశ్రామిక అభివృద్ధి వ్యవస్థలో ఉత్పన్నమైన అస్తవ్యస్త విధానాలే మనం ఎదురుచూచే పాశ్చాత్య ప్రపంచం గూడా వారి నివేశన వసతి సముదాయాల అభివృద్ధి ప్రకృతి వనరులను చవకైన శ్రామిక వర్గాన్ని పొందేందుకు వారు ఇతర దేశస్థులపైకి దండయాత్రలు చేసి వారి సంస్కృతిని ధ్వంసం చేసి, వీరి సంస్కృతితో గూడిన వసతి సముదాయాన్ని నివేశన వసతి సముదాయాన్ని అభివృద్ధి చేసుకొనేవారు. ఆ మార్గాల ద్వారా యూరప్ దేశస్థులు, అమెరికన్ దేశస్థులు, తమ ఆధిక్యతను పెంపొందించుకొన్నారు. అటువంటి అభివృద్ధి ప్రణాళికవలన, అన్ని వర్గాల ప్రజలు ఒకేవిధమైన సమానత్వం పొందే వీలులేదు. కారణం ఈ అభివృద్ధి మార్గంలో ఏవిధంగానైనా "పెట్టుబడి" "వనరుల ప్రాముఖ్యత" "లాభం" అనే అంశాలు మాత్రమే ప్రథమ ప్రాధాన్యతలు గనుక. పెద్ద మొత్తాల్లో పెట్టుబడులు, లాభాలనుద్దేశించి చేయబడతాయి. ముఖ్యంగా ఈ విధానం తక్కువ జీతానికిదొరికే శ్రామికుల మీద ఆధారపడి వుంటుంది గనుక, ఉద్యోగాలన్నీ అమెరికా వంటి దేశంలోని పెద్దస్థాయి, ఖరీదైన శ్రామికవర్గం నుండి బంగ్లాదేశ్, చైనా, భారత్ వంటి దేశాలకు తరలిపోయింది. మరియు తక్కువస్థాయి శ్రామికులు లభ్యపడని పరిస్థితుల్లో పలు పరిశ్రమలలో ఆ లోటును యంత్రముల చేత భర్తీ చేయుట జరుగుతుంది. ఆ రకంగా, ప్రజానీకం, తమ జీవితావసరాలకు ప్రకృతి వనరుల ఆసరా కోల్పోవుటయేగాక, పరిశ్రమలలో యాంత్రిక సదుపాయములను పెంచుటవలన కూడా, భిక్షగాళ్ళుగా మారుచున్నారు. ఈవిధానంలో, ప్రకృతి వనరుల విద్యుత్ వినియోగం అవసరం ఎక్కువగా వున్నందున్న ప్రస్తుతం ప్రపంచంలో ఎదురయ్యే వాతావరణ అసమానతలు వంటి పలు సమస్యలకు కారణం అవుతున్నవి. ప్రధానంగా ఈ విధమైన "అభివృద్ధి చర్యల" వలన ఇంతకాలంగా అనుసరిస్తున్న ప్రజా సంఘాలకు అనుబంధమైన జీవన విధానం, అస్తవ్యస్తం కాబడి, అనైక్యతకు కారణభూతమై ప్రకృతి వనరులను పూర్తిగా విచక్షణ రహితంగా నిర్మూలించి, ఈ తరం వారినేగాక ముందు తరంవారిని కూడా బికారులను చేసే పరిస్థితికి దారితీయుచున్నది.

ప్రస్తుతం ప్రతిపాదనలో వున్న అన్ని రకాల పారిశ్రామిక మండలాలకు, సంస్థలకు, విద్యుత్తు ఇంధనము ముఖ్య అవసరమైనందున, గోదావరి నదీ తీరం వెంబడి, బొగ్గు గనుల త్రవ్వకం ప్రతిపాదించి బొగ్గుగని మండలాలుగా మార్పు చెందినట్లైన, ఆ ప్రాంతంలో జనజీవన వసతికి ఏమైనను ఆస్కారం వున్నదా? ఇక నదీ జలాలపై దీని ప్రభావం (బొగ్గు గనుల త్రవ్వకం) ఎట్లా వుండబోతుంది? ఒక మిత్రుడు చెప్పినట్లు, ఈ ప్రతిపాదిత బొగ్గుగనులు, శ్మశానాలుగా మార్చివేశాయని అనడం జరిగింది. ఇప్పటికీ నెలకొని యున్న బొగ్గు గనులవల్ల గానీ, పరిశ్రమల స్థాపనవలనగాని, విద్యుదుత్పాదక సంస్థల వలనగానీ, వెదజల్లబడే వ్యర్థ పదార్థాల కాలుష్యం కారణంగా, వాతావరణ మార్పులతో, మొత్తం సమాజానికి తీవ్రహానిని కలుగజేస్తున్నాయి. గత రెండు నెలలుగా తెలంగాణా జిల్లాలలో వడగండ్లవానలు, అకాల వర్షాలు పడటం, తీవ్ర వాతావరణ మార్పులవలన పంటలు నష్టపోవడం మనం గమనిస్తూనే వున్నాము.

కాబట్టి మనం మన ప్రజలను, ప్రత్యక్షంగా స్థానభ్రంశం పట్టించడమేగాక పరోక్షంగా కూడా వ్యవసాయదారులు తమ వ్యవసాయ వృత్తినుండి బయటికి నెట్టివేయబడుటను, తత్ఫలితంగా ఏర్పడ్డ వత్తిడికి, రైతులే గాక వ్యవసాయంతో దగ్గర సంబంధం గల పల్లెవాసులను సైతం పూర్తిగా నిరాశ్రయులు కావడానికి దోహదపడుతోంది. ఇంతేగాక ఈ మొత్తం వత్తిడి, మన ఆహార భద్రతలపై పడి తీవ్ర రూపం దాలుస్తోంది.

ఈ అంశములను మనం ముందుంచినపుడు కొందరు "అభివృద్ధిని ఏవిధంగా అడ్డుకొనగలమని"? ప్రశ్నిస్తారు. అయితే అభివృద్ధి అంటే ఏమిటి? అది కేవలం ప్రజల కొనుగోలు శక్తిని పెంపొందించి తద్వారా అధిక వస్తువులు సేకరించుకొని "వృద్ధిరేటు" క్రింద పరిగణనలోనికి తెచ్చుకొనుటయా? అట్లుకాక ప్రతి పౌరుడు తాను గౌరవప్రదమైన జీవితం పొందుటకు జీవనవిధానం, మంచినీరు, గాలి, ఆహారం, మంచి ఆరోగ్యం మరియు విద్య వంటి సౌకర్యాలు పొందుటయా?

ఈ ప్రశ్నలు ప్రజలముందుంచినట్లైతే వారి ద్వారా పొందగల జవాబు విద్యావంతులయిన తమ పిల్లల అర్హతకు తగిన ఉపాధి ఉద్యోగములు పొందగల అభివృద్ధినే తాము కోరుచున్నట్లు వెలిబుచ్చుతారు. వార్ని నేను ప్రశ్నించేదేమంటే, విద్యార్హత ఉంటే కేవలం వ్యక్తిత్వ వికాసం, సామాజిక మార్పులేక ఏదైన కర్మాగారంలోనే ఉద్యోగం పొందుటయా? వ్యవసాయం, మత్స్యకార వృత్తి, కుమ్మరవృత్తి కుండలు చేయడం, చేతి వృత్తులు, పశువుల పెంపకం, కుట్టుపని, వడ్రంగం ఇత్యాది పనులు ఉద్యోగం క్రింద పరిగణింపబడవా? ఇంతకాలంగా శతాబ్దాల కాలంలో, ప్రజలు తమ స్వయం పోషక వృత్తులతో పనులు కల్పించుకొని జీవించలేదా? ఈ రాష్ట్రంలో విద్యాధికులైన యువకులందరికీ మనకున్న వనరులతో ఉద్యోగ అవకాశములు ఇచ్చే అవకాశం ఏ మాత్రమైనా వున్నదా? ఆ విషయానికివస్తే మనదేశంలో ఏ ప్రాంతంలోనైనా ఆ అవకాశం వున్నదా? బెంగాల్ రాష్ట్ర సింగూర్‌లో టాటా 'నానో' ప్లాంట్ విషయానికివస్తే వెయ్యి ఎకరాల, సూక్షేత్రమైన వ్యవసాయ భూమిని వారి అవసరాలకు కైవసం చేసుకొని, 80 మందికి ఉపాధి కల్పనతో ప్రారంభించి 10 సం॥ల కాలంలో 2000 మందికి అవకాశం కల్పించునట్లు వాగ్దానం చేసింది.

ప్రస్తుతం ఎకరానికి ఇద్దరు లేక ముగ్గురు ఆధారపడదగినట్లు లెక్కించినను కనీసం 3000 మందికి ప్రత్యక్ష జీవన ఆధారంగా ఆ భూమి వినియోగింపబడుతున్నది. ఈ కార్ల పరిశ్రమతో బాక్సైట్ గనుల్లో విద్యుదుత్పత్తి కేంద్రాల్లో అల్యూమినియం, విద్యుదుత్పత్తులవల్ల ఉపాధి వసతులు కోల్పోయిన వారి సంఖ్య. ఇప్పుడు ఉపాధి పొందినవారి కన్న చాలా ఎక్కువగానే వుంటుంది.

ఉపాధికల్పన అనే నెపంతో పెద్ద పరిశ్రమలు స్థాపించే ప్రయత్నంలో స్వల్ప ఖర్చుతో భూములు, నీరు, తదితర మౌలిక సదుపాయాలు పొందడం, వారు అనుకొన్నన్ని ఉద్యోగావకాశాలు పెంచుట జరుగుటలేదు. ఇంకను ఈ క్రొత్త పరిశ్రమలలో యాంత్రిక విధానాలను పెంపొందించుట వలన ప్రస్తుతం వున్న ఉద్యోగావకాశాలు తగ్గించటం జరుగుతోంది. సింగరేణి బొగ్గుగనులలో 1,17,000 మంది ఉద్యోగస్తుల స్థానంలో 40,000ల ఉద్యోగులకు తగ్గించుట ఈ యాంత్రిక విధానంవలనను, సగానికి సగం అనగా 50 శాతం ఉద్యోగాలు సాధారణ గనులను ఆరుబయలు గనులుగా మార్చుట వలన జరిగినది.

ఇంకను ప్రస్తుతం 'హైటెక్' అభివృద్ధిగా చెప్పదగిన మనదేశంలో సైతం వ్యవసాయమే ప్రధాన భూమిక వహించి, సుమారు 60 శాతం మందికి ఉపాధి కల్పించి, అందులోనూ చేనేత, సన్నకారు వ్యాపారస్తులు అంతా స్వల్ప విద్యుత్తు, తక్కువ వనరులతో జీవనం సాగిస్తున్నారు. దీనికి తోడు ఈ వనరులు, పెద్ద పరిశ్రమలను సైతం తీవ్రంగా ప్రభావితం చేయడం, జనాభాలో 30శాతం సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీలోనూ ఉపాధి కల్పన జరుగుచున్నది. ఇంకను గత 20 సంవత్సరాలుగా ప్రభుత్వాలన్నీ ప్రజలను, వారి సంప్రదాయ వృత్తులైన వ్యవసాయం, చేనేత మత్స్యకార వృత్తి చిన్న వ్యాపారాలు, అటవీ ఉత్పత్తులు మొదలగు జీవనాధార మార్గాలనుండి బయటికి నెట్టివేయబడే విధానాలను రూపొందిస్తున్నవి. దాని ఫలితాలను మనం ఇప్పుడు చూడగలిన అధిక సంఖ్యలోని ప్రజలు పట్టణాలలోని మురికివాడలలో నివసించడం, జీవన యోగ్యంగాని స్థాయిలో ప్రజావసరాలకు తగినంత వసతి సౌకర్యాలు కల్పించబడని నగర జీవనం సాగించడం జరుగుచున్నది. ప్రతి ఆర్థిక విధానానికి, తగినంత స్థాయి స్థోమత గల పరిధి వుంటుంది. అట్లే నగర జీవితంలో గూడా భరించగల స్థాయి స్తోమత వుంటాయి. అనగా కనీస అవసరాలైన నీరు, గాలి, ఆహారం, నివాసవసతి కల్గివుంటాయి. ఈ అంశాలన్నీ వికేంద్రీకరణ వలననే సాధ్యపడతాయి. ఈ అంశంలో ముందుకు పోవాలంటే, స్థానికమైన చిన్నతరహా పరిశ్రమలను ప్రోత్సహించి, ప్రజల ఆసరా అయిన, వ్యవసాయరంగానికి సంబంధించి అసలైన పనిని ఇంటి వద్దే పొందే విధంగా లాభసాటి రూపొందించవల్సి వుంటుంది.

జి.డి.పి రేటు మరియు ఆర్థికాభివృద్ధి, సామాజిక అసమానతలను తొలగించగలిగాయా? ఎత్తైన హైటెక్ ప్రపంచ

Printed, Edited & Published by T. Narayana Rao B.Com., LL.B. D.No. 10-100, New Gaddiannaram, Behind Shivaganga Theaters, Saroornagar (M), R.R. Dist. A.P.- 60
Printed at : M/s Print Point, H.No. 5-14, Opp. Megha Theatre lane, Durganagar, Dilsukhnagar, R.R. Dist. A.P.-500 060.

RNI Regd. No. APBIL/2012/50668 Postal Regn. No. HSE/677/2013-2015



## ہندوستان کی عوام اور اسکی گربت ١٨

حال ہی میں ہوے سنسد کے چناو کے نتیزے کسی انقلاب سے کم نہیں. یہ پر امن انقلاب بنا دھرنوں بنا شور شرابہ کے ، اور بنا کسی سیاسی دل کے کہنے پے ہوا ہے. سیاسی دل پھر وہی جات – پات مذہب کا واستہ دیکر پرچار کر رہے تھے. لیکن اس بار ہندوستان کی عوام نے انھ ایسا پچھڈا کی نتیزے آنے کے باد سب کی بولتی بند ہو گیی. یہ کسی کا اندازہ نہیں تھا کہ جس دل کو مذہب کے نام پر لگاتار بدنام کیا جا رہا تھا اسی دل کے نیتا کو جنتا نے ایسی اکثریت دی ہے جو ١٩٨٤ کے چناوون کے باد کسی دل کو حاصل نہیں ہوئی تھی. کیا یہ انقلاب نہیں؟

سبی نیتاؤں کو اسسے یہ سبک سیکھنا چاہیے کہ بٹوارے کی سیاست اب شاید ہی چل پایے کیونکہ عوام نے اسے پوری ترہ سے نکار دیا ہے. جس دل کو شہری دل کہا جاتا تھا اسے عوام نے پورے دیش کا دل بیان کیا ہے. یہ واکیہ تاریخی ہے اور اسے کوئی نکار نہیں سکتا.

سوال یہ ہے کہ جب عوام کا ذکر ہوا ہے تو عوام کے کونسے حصّے کی بات ہو رہی ہے. اس عوام کی پہچان لوکودھیدھر سماج سے ہوتی ہے. اس سماج سے جڑے ہیں کسان، بنکر،لوہار، ترکھان، آدیواسی، چھوٹے چھوٹے ویپاری، یہ سب اور کیی ایسے لوگ جو محنت کا کھاتے ہیں اور ایمانداری سے اپنی زندگی جیتے ہیں؛ انکے مجحب الگ ہیں، انکی جات الگ الگ ہے،پھر بھی یہ جندگی کی جدوجہد ایک ساتھ کرتے ہیں کیونکہ یہ اپس میں انسانیت سے جڑے ہیں؛ انمیں فوٹ ڈالنے کا کام جو سیاسی دل زمانے سے کرتے آرہے تھے انکو اس سماج نے کرارا تماچہ مارا ہے. اسلئے ان چناوی نتیزوں کو انقلابی کہا گیا ہے.

خید کی خوشالی کے لیے یہ پہلا سہی کدام اس سماج نے اٹھایا ہے، اب آگے کی سوچنے کی ضرورت ہے، کیونکہ اس سماج کا لگاتار اِستِحصال کیا گیا ہے، انکو ایسے بندھنوں میں

باندھ کر جسےانہونیں اس چناو میں ٹوڈ دیا ہے. اس سماج کو اپنی اقتصادی انکشاف کی لئے ایک ایسے ہی پرامن انقلاب کو جنم دینا ہوگا. کچھ ایسا کرنا ہوگا :

جو سیاسی دل اس سماج کی وجہ سے ستا میں آیا ہے اسکے سامنے اس بات کو رکھیں کی اس سماج سے جو ودھیا جوڈی ہے اسکی بنیاد پر اس سماج کی اقتصادی انکشاف کی یوجنائیں بنایی جاییں. اس سماج کی ودھیا جو اسکے ہر کاریگر سے جوڈی ہیں اسے نظرانداز نہ کیا جائے، کیونکہ صرف انگریجی علم کی بنیاد پر پورے ہندوستانی سماج کا انکشاف نہیں ہو سکتا. ادھنک گیاں ویگیاں کی بنیاد پر ہی کروڑوں ہاتھ کارکند نہیں ہو سکتے.

ستتادھری دل کے کاریکرتعاون کے ذریے یہ بات مودی تک پہنچانے کی ضرورت ہیں، نہیں تو سیدا سیدا گٹھبندھن بنا کے مودی سے بات کرنے کی زریرت ہے ٹھیک ویسے ہی جیسے پنچپتی ورگ کرتا ہے.

(3వ పేజీ తరువాత)

గోడల మధ్య కూడా మనం కులం, మతం, స్త్రీ పురుష వివక్షితలో నెలకొని వున్న అసమానతలను చాలాలోతుగా పాతుకొని వున్న విషయం చూస్తూనేవున్నాము. నిజానికి ఆర్థికాభివృద్ధివలన సామాజిక న్యాయం జరిగి వుండవల్సినా అట్లా జరగలేదు. మన

నగరాలల్లో పారిశుద్ధ్య పనులు దళిత వర్గాల వారే చేస్తున్నారు. ఇంతకన్న జాగుప్సాకరమైన, తప్పిదమైన ఉదాహరణ మన వ్యవస్థలో మరేదైనా వున్నదా? ఈ రకమైన కేంద్రీకృత 'పట్టణీకరణ', "అభివృద్ధి" అసమానతలను కొనసాగించడం తద్వారా స్వల్ప సంఖ్యలోని ప్రజలు మాత్రమే ఎక్కువమంది శ్రమతో ఈ సౌఖ్యాన్ని పొందడం జరుగుతున్నది. దీనికి పరిష్కారమార్గం మన ఆర్థిక, ఉత్పత్తి, వినియోగం, విధానాలను, పారిశుద్ధ్య నిర్మూలన వ్యవస్థను వికేంద్రీకరించటం మాత్రమే అందరికి సమన్యాయం చేయుటకు దోహదపడుతుంది.

తెలంగాణా ప్రజానీకానికి, క్రొత్తరకమైన అభివృద్ధి ప్రణాళికలు వేసుకొనే సదవకాశం వచ్చింది. అందులో ఒక అవకాశంగా, కులాతీత మరియు మతాతీత రాజకీయాలు, పర్యావరణ ఆధారిత ఆర్థిక విధానం, విద్యావంతులైన యువత గర్వించదగిన, వ్యవసాయ, పశుపోషణ, కోళ్ళు గొఱ్ఱెల పెంపకం, కుమ్మర, కుట్టుపని, వడ్రంగం, ఉపాధ్యాయవృత్తి, మెకానిక్, చిన్న వ్యాపారి, అనే విచక్షణలేక తమ ఆసక్తి మేరకు ఉపాధినెంచుకొనగల్గడమా లేక కేవలం ఇంజనీరింగ్ కాలేజీకో, ఎం.బి.ఎ కో పరిమితమై, ఉద్యోగావకాశాలు లేక ఆర్థిక వెసులుబాటు లేక ఈ రోజుల్లో వలె, బాధపడటమా ఎన్నుకోవాలి. అసలు సమస్య ఏమంటే, సాంప్రదాయక వృత్తులు పూర్తిగా తమ ఉనికిని కోల్పోయి మరుగున పడటం యువత ఆలోచనలో చేతులతో చేయడం, మట్టితో చేయడం, అనునవి కొంతవరకు న్యూనత, తగ్గుదలను సూచించేవిగా భావించడం వారికి చెప్పబడని, తెలియని విషయలేమనగా ఈ రకమైన జీవన విధానం, స్వతంత్ర జీవనానికి, స్వయం ప్రతిపత్తికి ఇతరులపై ఆధారపడకుండా వుండగల అవకాశం ఇస్తుందనే విషయం.

అమానుషమైన, క్రూరమైన వృత్తులు అనగా, వ్యర్థ పదార్థాలు ప్రోగుచేయడం, మలమూత్ర విసర్జన శాలలు శుభ్రపరచడం, మురుగునీటి వ్యవస్థలో పనులు, జంతు చర్మాల ద్వారా తయారుచేయగల, పాదరక్షల తయారీ, శవదహన సంస్కార వృత్తి మొదలగు ఏహ్య వృత్తులనుండి దూరం చేయడం మనం చేయవల్సిన కర్తవ్యం. ఈ సమస్యను మనం రెండు విధాలుగా పరిష్కరించుకొనవచ్చును. వ్యర్థ పదార్థాలను నిర్మూలించే విధంగా స్థానిక మరియు వికేంద్రీకరణ పద్ధతుల ద్వారా, ప్రతి స్వంతదారు వారి వారి వ్యర్థ పదార్థాల నిర్మూలకు తామే బాధ్యతను తీసుకొని, యాంత్రిక పద్ధతుల ద్వారాగానీ విద్యుత్పరికర మార్గాల ద్వారాగానీ ముఖ్యంగా దహన, ఖనన కార్యక్రమాల విషయంలో నిర్మూలన మార్గాలను అనుసరించవల్సి వుంది. తప్పనిసరిగా అవసరమైన చోట సరైన, న్యాయమైన పద్ధతుల ద్వారా ఈ ఆధునిక సాంకేతిక యాంత్రిక పద్ధతుల ననుసరించినచో తప్పనిసరిగా సమాజ వికాసం సాధ్యపడుతుంది.

ఎక్కువ సంఖ్యలో ఆనకట్టల నిర్మాణం, ఎత్తిపోతల పథకములు, మెట్టప్రాంతాల్లో వ్యవసాయ వసతులు కోసం కల్పించినప్పటికిన్నీ, అవి మరిన్ని సమస్యల సృష్టికి కారణమవుతాయి. ప్రత్యామ్నాయంగా పూర్వం మన తెలంగాణా ప్రాంతంలో ప్రాచీనంగా అనుసరిస్తూ వస్తున్న వర్షాధారపు వ్యవసాయంతో గొలుసుకట్టు చెర్వులతో మంచి దిగుబడులు పొందే పద్ధతులను అభివృద్ధి పరచుకొను ప్రయత్నాలే మంచిదనిపిస్తోంది. పెట్టుబడి తక్కువతో వర్షాధారపు సదుపాయంతో మంచి గిట్టుబాటు ధరతో రైతులను ఈ వ్యవసాయ పద్ధతులపై ప్రోత్సాహం కల్గించాలి. ఆ పరిస్థితులు నెలకొనవలెనన్న తెలంగాణా ప్రాంత ప్రజలు, వరి బియ్యానికి బదులు జొన్నలు వినియోగించే పరిస్థితులకు తయారు కావల్సివుంది. ఎందుకంటే ఈ ప్రాంతపు రైతులు, తమ పంట పొలాల్లో పలుచోట్ల బోరుబావులు తవ్వుటకై అప్పులు చేసి, నీళ్ళురాక, సరైన సాగుబడిరాక పోవడమే ఆత్మహత్యలకు కారణం.

ఈ సాంప్రదాయ వర్షాధార వ్యవసాయానికి ప్రకృతి సిద్ధమైన వ్యవసాయ పద్ధతులు జోడించిన భూసారం అభివృద్ధికావడం ఆరోగ్యకరమైన పర్యావరణ పరిస్థితులు ఏర్పడడం, ఆరోగ్యమైన ఆహారంతోపాటు అందరి వ్యక్తిగత ఆరోగ్యం కూడా అభివృద్ధి చెందుతాయి. ఈ పరిస్థితులు వ్యవసాయదారుని స్థితిగతులు పెంచుటయేగాక, ఇంధన (శక్తి, కరెంటు) ఖర్చును తగ్గించుటయేగాక, వాతావరణంలో కూడా మంచి మార్పును తేగలదు. గ్రామీణ ఆర్థిక వనరుల పురుద్ధరణతోపాటు కుల విభేదాలు నిర్మూలన చేయటం జన జాగృతం కొరకు మనో వికాసం కల్గించి విద్యావంతుల్ని చేయడమే అవసరం.

**- కవుల సరస్వతి (హన్స్ఇండియా సౌజన్యంతో)**

**మీకు తెలుసా!**

**10 గ్రా॥ బంగారం ధర రూ॥ల్లో**

| | | |
|---|---|---|
| 1925 - 18.75 | 1965 - 71.75 | 2007 - 10,800 |
| 1935 - 30.81 | 1975 - 540 | 2010 - 18,500 |
| 1945 - 62.00 | 1985 - 2130 | 2011 - 26,400 |
| 1955 - 79.18 | 1995 - 4680 | 2014 - 25,076 |
| | 2005 - 7,000 | |

**- తటవర్తి నారాయణరావు**

**మా సంస్థ గురించి మరియు పాత పత్రికల గురించి చూడవల్సిన**
**వెబ్ పేజీ** : Loka Vidya blogspot vidyaashram
**http : // www.vidyaashram.org/lokavidya_prapancham.html.**
**http : // vidyaashram.org/papers/LJA-Announcement_Telugu.pdf**

వ్యాసాలు, ఉద్యమ వార్తలు పంపించవలసిన చిరునామా :
**Loka Vidya Prapancham**
**D.No. 10-100, New Gaddiannaram, Behind Shivaganga Theaters,**
**Saroornagar (M), R.R. Dist. A.P.- 500 060 Ph : 040-24152155**
**e-mail : tnrkoundinyasa@yahoo.com**

**ఈ పత్రికలోని వ్యాసాలు యధాతథంగా పునఃప్రచురణ హక్కులు అందరివి.**

**BOOK - POST PRINTED MATTER**
**5 JUNE - 2014**

**To**

Printed, Edited & Published by T. Narayana Rao B.Com., LL.B. D.No. 10-100, New Gaddiannaram, Behind Shivaganga Theaters, Saroornagar (M), R.R. Dist. A.P.- 60
Printed at : M/s Print Point, H.No. 5-14, Opp. Megha Theatre lane, Durganagar, Dilsukhnagar, R.R. Dist. A.P.-500 060.